
అదేం చిత్రమో గాని, నేను ఎప్పుడు ఏ జబ్బు గురించి పత్రికల్లో ప్రకటనలు చదివినా ఆ రోగ లక్షణాలన్నీ నాకూ ఉన్నాయనిపిస్తుంది. అదీ మామూలుగా కాదు, తీవ్రంగాను ప్రమాదకరంగానూ ! నాకు కలిగే చిన్నా పెద్దా అనుభూతులన్నీ సరిగ్గా తూచినట్టు ఆ రోగ లక్షణాలతో సరిపోతాయి.

ఓ సారి - నాకు బాగా జ్ఞాపకం - నాకు కొద్దిగా ఫ్లూ జ్వరం తగిలినట్టు అనుమానం వచ్చింది. సరే, ఏం వచ్చినా దాని గురించి కూలంకషంగా తెలుసుకోవడం అలవాటు నాకు. అంచేత కేంద్ర గ్రంథాలయానికి వెళ్ళి జబ్బులు - నివారణోపాయాల గురించి ఓ ఇంగ్లీషు ఉద్గ్రంథం ఒకటి తీసుకుని చదవడం ప్రారంభించాను. ఫ్లూ గురించి చదవాల్సినదంతా చదివేశాక అనాలోచితంగా పేజీలు తిరగేస్తూ ఏవేవో జబ్బుల గురించి చూస్తున్నాను. ఎక్కడ ఆగేనో ఇప్పుడు సరిగ్గా గుర్తు లేదు గాని -ఏదో భయంకరమైన జబ్బే అని గుర్తు - ఆ జబ్బు ప్రాథమిక లక్షణాలు కొన్ని చదివేసరికి, ఆశ్చర్యకరంగా అవన్నీ నాకూ ఉన్నాయా అని అనుమానం తోచింది.

ఒక్క క్షణం భయంతో బిగుసుకుపోయాను. నిస్పృహలో ఏమీ తోచక ఇంకొన్ని పేజీలు తిరగేశాను. టైఫాయిడ్ జ్వరం కనిపించింది. లక్షణాలన్నీ ఆసాంతం చదివాను. నాకు తెలియకుండానే కొన్ని నెలల తరబడి నేను టైఫాయిడ్ జ్వరంతో బాధ

# రోగనిర్ణయం



కె. గోదావరిశర్మ

పడుతున్న సంగతి అప్పుడు గుర్తించాను ! ఆ లక్షణాలన్నీ చక్కగా నన్ను పరీక్షించే వర్ణించి వ్రాశారా అన్నట్టు ఉన్నాయి మరి ! అసలు నాకు ఇంకా ఏమేమి జబ్బులు ఉన్నాయా అని ఆశ్చర్యమూకుతూహలమూకలిగేయి. పేజీలు తిప్పి పచ్చ కామెర్ల గురించి చదివాను. ఆశ్చర్యం ! అనుకున్నట్టే ఆ లక్షణాలు ఉన్నాయి నాకు. నా గురించి నాకే క్షణ క్షణానికి ఆసక్తి పెరిగిపోసాగింది. అసలు వ్యవహారమంతా ఏమిటో తెల్సుకోవాలనిపించింది.

కుదురుగా కూచుని ఎ నుంచి జడ్ దాకా నాకున్న జబ్బులన్నిటి గురించీ తెలుసు కోవాలని నిశ్చయించు కున్నాను. స్వ స్వరూప జ్ఞానం గురించి మన భారతీయ రుషులు, నో దైసెల్ఫ్ ' అని పాశ్చాత్య పెద్దలూ ఇచ్చిన సలహాలు గుర్తు చేసుకుని ఆ పుస్తకాన్ని భక్తి శ్రద్ధలతో పఠించడం ప్రారంభించాను. చదువుతూ ఉంటే మతి పోయింది నాకు ! అంటువ్యాధులన్నీ ఉన్న లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నీరసం పుట్టుకతోనే ఉంది. ఆయాసం దాదాపు చిన్నప్పటి నుంచీ ఉన్నట్టుంది. ఉబ్బసం లక్షణాలు బాగానే కనిపిస్తున్నాయి. కీళ్ళవాతం బాగా ఎక్కువగా లేదు గాని, ఉంది. కలరా తరచుగా వస్తున్నట్టు తెలుతూంది. డిఫ్తీరియా వదిలిపెట్టకుండా వస్తున్నట్టుంది. అసలు నేను పుట్టడమే మధుమేహంతో పుట్టినట్టున్నాను. సుఖవ్యాధులేవీ చిన్నప్పుడు లేవుగాని పెద్దయ్యాక వచ్చేశాయి ! ఈ విధంగా ఎ నుంచి జడ్ దాకా ఉన్న ఇరవైఆరు అక్షరాలతో ప్రారంభమయ్యే సకల జబ్బులూ - ఏగ్ నుంచి జైమాసిస్ దాకా - నాకు ఉన్నట్టు నిర్ధారణ అయింది. నాకు లేనివల్లా ప్రసవ సంబంధమైనవి, స్త్రీల రుతు క్రమానికి సంబంధించిన జబ్బులూ మాత్రమే.

నాకు కొంచెం బాధ అనిపించింది. నన్నెవరో అవమానించినట్టు ఫీలయ్యాను. నాకు ఆ ప్రసూతి వ్యాధులు మాత్రం ఎందుకు ఉండకపోవాలి ?




ఇటీవల తపాలాశాఖవారు నిర్వహించిన సంగీత, నృత్య పోటీలలో ప్రాంతీయ స్థాయిలో ఎనిమిది బహుమతులు, రాష్ట్ర స్థాయిలో ఆరు బహుమతులు పొందిన చిరంజీవులు మృదుల, సోదరుడు సతీష్. ఈ ఇద్దరూ శ్రీ భాగవతుల వెంకట హనుమంతరావు శిష్యులు.

ఏమిటి నా లోపం ? కాని కొంతసేపటికి క్రమంగా తేరుకున్నాక నా బాధ కొంచెం తగ్గింది. నన్ను నేను ఓదార్చుకున్నాను - అప్పటికే దాదాపుగా వైద్య శాస్త్రంలో ఉన్న జబ్బులన్నీ ఉన్నాయి కదా ! ఒక్క ప్రసూతి వ్యాధులు లేనంతలో ఎందుకు చిన్నబుచ్చు కోవాలి! మరీ అంత స్వార్థం పనికి రాదు. కొంచెం ఎక్కువ తక్కువ లున్నా, క్షయ, కేన్సర్. బోదకాలు. గుండె నొప్పి. కడుపునొప్పి. బొల్లులు. మూల వ్యాధులు. లూటీ వ్యాధులు. దురదలు - అన్నీ ఉన్నాయి కదా ! ఆ పుస్తకంలో డైమాసిస్ తరువాత మరేమీ జబ్బులు లేవు. అంటే నాకూ అంతకుమించి మరేమీ కంప్లెయింట్ లేదన్న మాట !

నేను కూచుని ఆలోచించాను. వైద్య శాస్త్ర పరంగా నాది చాలా అపురూపమైన కేసు అనిపించింది. నాలాంటి వాడు ఒక్కడు ఉంటే మెడికల్ కాలేజీలకి ఎంత లాభం ! నేనే ఒక రోగ నిలయాన్ని. ఒక ఆసుపత్రిని. మెడికోలంతా ఆస్పత్రుల చుట్టూ తిరిగి జబ్బుల గురించి నేర్చుకోనక్కర్లేదు. నా చుట్టూ మూడు ప్రదక్షిణాలు చేసి నన్ను స్టడీ చేసి ఎం.బి.బి.ఎస్. డిగ్రీలు పట్టుకు పోవచ్చు !

నేనింకా ఎంతకాలం బతుకుతానా అని ఆశ్చర్యం వేసింది. నన్ను నేనే పరీక్ష చేసుకోవడానికి ప్రయత్నించేను. కుడిచేత్తో ఎడమచేతి మణికట్టు దగ్గర పట్టుకొని చూస్తే మొదట అసలు నాడి అందలేదు. కొద్దిసేపటికి హఠాత్తుగా ఠకా ఠకా కొట్టుకోవడం ప్రారంభించింది. వాచీ చెవి దగ్గర పెట్టుకొని నాడి కొట్టుకోవడం లెక్కపెట్టేను. సరిగ్గా నిమిషానికి అరవై సార్లు - అప్పుడు స్ఫురించింది, నేను నిమిషానికి అరవై సెకండ్లనీ మరోసారి నిరూపిస్తున్నానని! ఈసారి వాచీ దూరంగా ఉంచి నాడీ స్పందన లెక్కపెట్టేను. కొంచెం అటూ ఇటూగా నిమిషానికి నూట నలభై ఏడు వచ్చింది. అది ఎక్కువో తక్కువో నాకు తెలియలేదు. సరే, ఇలా లాభం లేదని హృదయ స్పందన ఎలా ఉందో చూద్దామనుకున్నాను. చడీ చప్పుడూ లేదు. అసలు నా ఉర పంజరంలో గుండెకాయ ఉందా లేదా అని అనుమానం వచ్చింది. అప్పటివరకూ ఉన్నట్టు, దడ దడ కొట్టుకుంటున్నట్టే గుర్తు. ఎందుకైనా మంచిదని చాతీ మీద అరచేత్తో కొంచెంసేపు తట్టేను. ఎంత సేపు తట్టినా నా హృదయం మేల్కోలేదు. చెయ్యి వెనక్కి పెట్టి వెన్ను తట్టి నన్ను నేను ప్రోత్సహించుకున్నాను. ఫలితం శూన్యం ! నాలిక చాచగలిగి నంత వరకు చాచి ఓ కన్ను మూసి రెండో కంటితో నాలిక చివరని పరిశీలించాను. నాలిక పూత ఉన్న సంగతి - పుస్తకంలో చదివినదే - మళ్ళీ నిర్ధారణ అయింది తప్ప మరేమీ తెలియలేదు.




గర్వంగా తల ఎత్తుకుని నిటారుగా నడుస్తూ లైబ్రరీలోకి వెళ్ళిన వాడిని, సర్వ రోగ గ్రస్తుడిగా, బరువుగా నిట్టూరుస్తూ బయటికి వచ్చాను.

వెంటనే డాక్టరు దగ్గరికి వెళ్ళేను. ఆయన నాకు పాత ఫ్రెండే. నాకేమీ లేనప్పుడల్లా నా కళ్లు చూసీ నాలిక చూసీ చంపుతూ ఉంటాడు. ఇదిగో, ఇలాంటప్పుడు కదా అతనికి చేతినిండా పని ! ఏ డాక్టరుకైనా ప్రాక్టీసు వుండాలి మరి ! నాలాంటి రోగి ఒక్కడుంటే చాలు, వెయ్యిమంది మామూలు రోగులతో ఉండే ప్రాక్టీసు కంటె ఎక్కువ ప్రాక్టీసు వుంటుంది. వాళ్ళందరికీ ఒకటో రెండో మాత్రమే జబ్బులు ఉంటాయి కదా మరి ! అంచేత నేను మా డాక్టర్ గారికి ఈ విధంగా ప్రాక్టీసు ఇచ్చి సాయం చేద్దామనుకున్నాను.

నన్ను చూడగానే "ఏమిటి విశేషం ?" అన్నాడాయన.

"విశేషం ఏం ఉందో అంతా చెప్పి మీ టైము వృధా చెయ్యడం నాకు ఇష్టం లేదు. అదీ కాక జీవితం బుద్బుదప్రాయమైనది. నేను నా జబ్బులన్నీ మీతో చెప్పడం పూర్తి చేసేదాకా మీరు బతికి ఉంటారో ఉండరో ! అందుచేత, నాకు ఏం లేదో మాత్రం చెప్తాను. నాకు లేని దల్లా ప్రసూతి వ్యాధులు, స్త్రీల ప్రత్యేక వ్యాధులూ మాత్రమే. అవి ఎందుకు లేవని నన్ను అడక్కండి. నాకు తెలియదు. అవి లేవనీ, అవి తప్ప మిగిలిన సర్వ రోగాలూ ఉన్నాయనీ మాత్రం తెలుసు. వైద్య శాస్త్రంలో మొత్తం ఎన్ని జబ్బులు ఉన్నాయో మీకూ తెలుసు కదా ! మళ్ళీ ఆ పేర్లన్నీ మీతో ఏకరువు పెట్టడం ఎందుకూ ?" అన్నాను నేను.

ఆయన నన్ను పరిశీలనగా చూసి గబుక్కున చెయ్యి పట్టుకున్నాడు. నేను కొంచెం ఏమరుపాటుగా ఉన్న సమయం చూసిగుండె మీద రక రకమని సుత్తితో (రబ్బరుదే అనుకోండి) కొట్టేడు. పడుకోమని చెప్పి నా కడుపు మీద కొట్టేడు. ఇలాంటివే మరికొన్ని పిరికి పనులు చేసేడు. వెళ్ళి కూచుని ప్రిస్క్రిప్షన్ రాసేడు. అది అందుకుని మడిచి జేబులో పెట్టుకుని బయటికి నడిచేను.

మందుల షాపుకి వెళ్ళి ఆ చీటి వాడి కిచ్చేను. వాడు అది చదివి "సారీ" అని తిరిగి ఇచ్చేశాడు.

నేను రోడ్డు మీదకి వచ్చి దుకాణపు బోర్డు చూశాను. మందుల షాపే ! మరి లేవంటాడేం ? మళ్ళీ వెళ్లి అడిగేను.

"నాకు ఓ హోటలు, ఓ జనరల్ స్టోర్సు ఉంటే మీక్కావలసిన వన్నీ ఇచ్చి ఉండేవాడిని. కాని ఇది కేవలం డ్రగ్ స్టోర్స్ కావడం వల్ల మీకేమీ సాయం చెయ్యలేకపోతున్నాను. సారీ !" అన్నాడు.

నేను చీటీ విప్పి చదివేను. అందులో ఇలా ఉంది:

> "ఆరు గంటలకొకసారి పూర్తి భోజనం.
> భోజనం కాగానే పాలు, పళ్ళు, నడక.
> రాత్రి పదయ్యేసరికి నిద్ర పోవడం.
> ముఖ్య సూచన: మీకు అర్ధం కాని విషయాల గురించి అనవసరంగా ఆలోచించి బుర్ర పాడు చేసుకోవద్దు".

నేను ఆ సలహాలు ఖచ్చితంగా పాటించాను. ఫలితంగా ఆ జబ్బులు పోయి నేను మృత్యు ముఖం నుంచి బయట పడడమే కాదు, ఇప్పటికీ సజీవుడిగానే ఉన్నాను. ●


తెలుగు కళాసమితి, న్యూజెర్సీ ఆధ్వర్యాన

# 1988 విభవ ఉగాది మినీ కథల పోటీ

## 12 కథలకు 12 x 300 — రూ. 3600/-

## 6 x 150 కథలకు రూ. 900/- కన్సొలేషన్ బహుమతులు

అమెరికాలో నివశిస్తున్న తెలుగువారు తమ మాతృభాష మీద ప్రేమతో, తెలుగు రచయితలపై అభిమానంతో వారిని ప్రోత్సహించడానికి మినీ కథల పోటీని 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక ద్వారా నిర్వహించాలని నిశ్చయించారు. ఈ కథలన్నీ 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రికలో ముందుగా అచ్చవుతాయి. కథ వారపత్రిక పేజీ (1/4 డెమ్మీ) సైజులో అచ్చులో రెండు పేజీలకు ఎట్టి పరిస్థితిలోనూ మించరాదు. ఇతివృత్తం సామాజికం, శైలి సరళమైన భాషలో విదేశాలలో వున్న ఆంధ్రులకు ఆబాలగోపాలానికి అర్థమయే రీతిలో వుండాలి. ఈ కథలు తిరిగి 'తెలుగు కళాసమితి, న్యూజెర్సీ' ఆధ్వర్యాన వెలువడే హోమ్ మేగ్‌జైన్ "తెలుగు జ్యోతి"లో నెలకు ఒక కథ చొప్పున 18 మాసాలు 18 కథలు పునర్ముద్రితం అవుతాయి.

తెలుగు కళాసమితి, న్యూజెర్సీ తరపున 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక నిర్వహించే మినీ కథల పోటీలో రచయిత్రులు, రచయితలు ఇతోధికంగా పాల్గొని తమ ఉత్తమ రచనలతో ఈ ప్రయత్నాన్ని సఫలం చేస్తారని ఆశిస్తున్నాము.

## 12 కథలకు ఒక్కొక్క కథకు రూ. 300/- బహుమతి

## 6 కథలకు ఒక్కొక్క కథకు రూ. 150/- కన్సొలేషన్ బహుమతి

### పాటించవలసిన నిబంధనలు

* కథ తెలుగు జీవితానికి సంబంధించినదై వుండాలి.
* కథలు అనుకరణ, అనువాదం కాదని, తమ స్వంతమని హామీ రాతలో ఇవ్వాలి.
* బహుమతికి యోగ్యమైన కథల నిర్ణయంపై తుది తీర్పు ఎడిటర్‌దే. ఈవిషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
* ఈ బహుమతులు రచయిత(త్రు)లకు అమెరికాలోని తెలుగుకళాసమితి, న్యూజెర్సీవారు అందజేస్తున్నారు.
* ప్రచురణకు అంగీకరించని, పోటీలో బహుమతులు పొందని కథలను త్రిప్పి పంపడం సాధ్యం కాదు. స్టాంపులు అంటించిన కవర్లు జతపరచనక్కర్లేదు.
* కథ రాతలో 3 1/2 ఠావులకు మించి వుండరాదు.
* కలం పేరు వాడినప్పుడు విధిగా తమ అసలు పేరు, చిరునామా స్పష్టంగా వ్రాయాలి.
* ఈ కథలతోపాటు 12 మంచి కార్టూన్లకు రూ. 50 బహుమతి ఇస్తాము. కార్టూన్లను ఆఫీసుకు వచ్చిన వాటి నుంచి స్వీకరిస్తాము. ఇవి 'తెలుగు జ్యోతి'లో ప్రకటిస్తారు.

రచయితలు, రచయిత్రులు తమ కథలను

**తెలుగు కళాసమితి, న్యూజెర్సీ వారి 1988 విభవ ఉగాది "మినీ కథల పోటీ"కి 28-2-1988 తేదీ లోపుగా పంపాలి.**

ఎడిటర్

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,
పోస్టు బాక్స్ నెం. 712
విజయవాడ-520 010